క్లుప్తంగా

శ్మశానవాటికకు స్థలం కేటాయించాలి

చొప్పదండి: మండల కేంద్రంలోని డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం వద్ద శ్మశాన వాటిక కోసం స్థలం కేటాయించాలని ఆరో వార్డు కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు తహసీల్దార్ అంబటి రజితకు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఆరో వార్డులో పోచమ్మ గుడి స్థలాన్ని ఆక్రమిస్తున్నారని, కబ్జాదారుల నుంచి స్థలం వెలికితీయాలని, బ్రాహ్మణకుంట శ్మశాన వాటిక స్థలం రికార్డుల ప్రకారం సూచించాలని కోరారు. వెంట వెంకటస్వామి, మల్లేశం, ప్రభాకర్, అజయ్, హన్మంతు, శోభన్‌బాబు, శ్రీనివాస్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాదాపూర్‌లో ఆధార్ అప్డేట్ క్యాంపు

గన్నేరువరం: ప్రతి ఒక్కరూ ఆధార్ అప్డేట్ చేసుకోవాలని జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మాదాపూర్‌లో ఏర్పాటు చేసిన ఆధార్ అప్డేట్ క్యాంపును ప్రారంభించారు. ఆధార్ నమోదు చేసుకుని పదేళ్లు పూర్తయినవారు అప్డేడ్ చేసుకోవాలని, కేంద్ర, రాష్ట్ర పథకాలు, బ్యాంకు సేవలు, సబ్సిడీ ప్రయోజనాలు, ఫించన్లు పొందేవారికి ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. అలాగే సవరణలు చేసుకోవాలని ఒరిజినల్ ఓటర్ ఐడీ, బ్యాంకు పాసు పుస్తకం, డ్రైవింగ్ లైసెన్స్, ఉపాధిహామీ జాబ్‌కార్డు, పాస్‌పోర్టు, పాన్‌కార్డు ఏదైనా తీసుకు రావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ సంపత్, టీఎస్ మేనేజర్ సురేశ్, డీఎం శివకృష్ణ, ఆపరేటర్లు మధు, రాకేశ్‌పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

చిగురుమామిడి: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని ఎంపీపీ కొత్త వినీత, జెడ్పీటీసీ గీకురు రవీందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని సుందరగిరి జెడ్పీ పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమం కింద డైనింగ్ హాల్, కాంపౌండ్‌వాల్, టాయిలెట్స్, కిచెన్‌షెడ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. పనులు ఇప్పటికే ఆసల్యమయ్యాయని త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమూర్తి రమేశ్, ఎంపీడీఓ నర్సయ్య, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ వెంకట్రమణారెడ్డి, ఎంపీటీసీ తిరుపతి, డీఈఈ రవిప్రసాద్, ఏఈ కృష్ణమూర్తి, హెచ్‌ఎం రవీందర్ రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ సంపత్, వార్డు సభ్యులు శంకర్ పలువురు పాల్గొన్నారు.

భూముల పరిశీలన

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు గ్రామంలో శుక్రవారం జాతీయ రహదారి కోసం సేకరించే భూములను హుజూరాబాద్ ఆర్డీవో హరిసింగ్ పరిశీలించారు. ఎక్కువ విస్తీర్ణంలో భూములు కోల్పోతున్నామని, మార్కెట్ రేట్ కంటే ప్రభుత్వం అందిస్తున్న పరిహారం తక్కువగా ఉందని పలువురు రైతులు ఆరోపించారు. ఈ మేరకు ఆర్డీవో గ్రామంలోని సర్వే నంబర్ 91, 96లోని భూములను పరిశీలించారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, సర్వేయర్ సంతోష్, రైతులు ఉన్నారు.


ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం చేస్తున్న మిత్రమండలి సభ్యులు

గంగాధర: మండలంలోని గర్శకుర్తి గ్రామానికి చెందిన చిందం లచ్చయ్య, కొలకాని హనుమండ్లు ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు కొత్త జయపాల్‌రెడ్డి మిత్రమండలి సభ్యులు శుక్రవారం ఐదు వేల చొప్పున ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చక్రపాణి, దూస శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి చెక్కు..



చెక్కు అందిస్తున్న అధికారులు

జమ్మికుంట: మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఆరెల్లి ఐలయ్యగౌడ్ ఇటీవల తాటి చెట్టు పైనుంచి పడటంతో తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం తాడి కార్పొరేషన్ ద్వారా తక్షణ సాయంగా బీసీ సంక్షేమశాఖ అధికారి రాజ్‌మనోహర్‌రావు ద్వారా బాధితుడికి రూ.15,000 చెక్కును శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా తాడి కార్పొరేషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం ఐఏఎస్‌కు, ఏఎస్ కార్పొరేషన్ ఎండీ ఉదయ్‌ప్రకాశ్, జూనియర్ అసిస్టెంట్ పాముకుంట్ల రవీందర్‌గౌడ్ , సర్పంచ్ పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కే వీరస్వామిగౌడ్, గౌడ సంఘం నాయకులకు బాధితుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వారసంత.. తీరేను చింత

- గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో కూరగాయలు, నిత్యావసర సరుకులు, వస్తువులు
- పట్టణ ప్రాంతాలకు వెళ్లడం తగ్గించుకున్న జనం
- రోడ్లపై వారసంత నిర్వహణ, దుమ్ము ధూళితో ఇబ్బందులు
- మూడు గ్రామాల్లో మినీ మార్కెట్ల నిర్మాణానికి నిధులు మంజూరు
- ముందుకురాని మిగతా గ్రామాల సర్పంచులు



బొమ్మనపల్లిలో అర్ధంతరంగా నిలిచిన మినీ కూరగాయల మార్కెట్

చిగురుమామిడి: మండలంలోని 17 గ్రామాల్లో కొన్నేళ్లుగా వారసంత నిర్వహిస్తున్నారు. రైతులు తాజా కూరగాయలు తక్కువ రేటుకే ప్రజలకు విక్రయిస్తున్నారు. గ్రామాల్లోనే కావాల్సిన కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులు లభిస్తుండటంతో ప్రజలు పట్టణ ప్రాంతాలకు వెళ్లడం మానేశారు. మండలంలోని మూడు గ్రామాలకు వారసంత నిర్వహణ కోసం నిధులు 2020–21 సంవత్సరంలో రూ. 40 లక్షలు మంజూరయ్యాయి. చిగురుమామిడి, బొమ్మనపల్లి, సుందరగిరి గ్రామాలకు వినియోగించనున్నారు.

పూర్తికాని మినీ మార్కెట్ పనులు

గ్రామాల్లో మినీ మార్కెట్ల నిర్మాణానికి ఈజీఎస్ నుంచి నిధులు మంజూరయ్యాయి. బొమ్మనపల్లిలో లెంటల్ లెవల్ వరకు పనులు పూర్తికాగా, చిగురుమామిడి, సుందరగిరిల్లో స్థల కొరతతో పనులు ఇంకా ప్రారంభం కాలేదు. 2023 మార్చి లోపు పూర్తి చేయకుంటే నిధులు ల్యాప్స్ అయ్యే ప్రమాదం ఉన్నా ఆయా గ్రామాల సర్పంచులు స్పందించడం లేదు. గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు గుర్తించడంలో ఆలస్యం చేస్తున్నారు.

దుమ్ము ధూళితో అవస్థలు

అన్ని గ్రామాల్లో రోడ్లపైనే మినీ వారసంత నిర్వహిస్తున్నారు. వాహనాల రాకపోకల కారణంగా దుమ్ముధూళితో ప్రజలు అవస్థలు పడుతున్నారు. కొనుగోలు చేసిన కూరగాయలతో అనారోగ్యం బారినపడే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంచి స్థలంలో మార్కెట్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వర్షం వస్తే వారసంత బంద్

వర్షాకాలంలో వారసంత జరిగే రోజు, ముందురోజు వర్షం పడితే వారసంత నిర్వహించడం లేదు. మినీ మార్కెట్ యార్డులు నిర్మిస్తే ఇబ్బంది లుండవనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

తప్పిన రవాణా ఖర్చులు

వారసంతలతో రైతులకు ఖర్చులు తగ్గాయి. గతంలో కూరగాయలను కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్‌కు తరలించేవారు. సుందరగిరి, కొండాపూర్, గాగిరెడ్డిపల్లి, చిగురుమామిడి, రేకొండ, లంబాడిపల్లి, సీతారాంపూర్, రామంచ, చిన్నములకనూర్, పీచుపల్లి గ్రామాల రైతులు రోజూ ఏదో ఒక గ్రామంలో కూరగాయలు విక్రయిస్తున్నారు.

ముందుకురాని సర్పంచులు

మండలంలోని 14 గ్రామాల సర్పంచులు మినీ మార్కెట్ల నిర్మాణానికి ముందుకు రావడంలేదు. గ్రామాల్లో స్థలం గుర్తించి గ్రామ పంచాయతీ తీర్మానం ఇస్తే నిధులు ఈజీఎస్ నుంచి మంజూరయ్యే అవకాశం ఉన్నా సర్పంచులు పట్టించుకోవడం లేదు.

ఏడాది క్రితం నిధులు మంజూరు



గ్రామంలో కూరగాయల విక్రయానికి షాపుల నిర్మాణం కోసం గతేడాది క్రితం నిధులు మంజూరయ్యాయని ఈసీ రాజయ్య చెప్పారు. అప్పటి నుంచి నేటికి మళ్లీ చెప్పలేదు. తప్పనిసరి పనులు ప్రారంభించాలని అధికారులెవరూ చెప్పలేదు.

– శ్రీమూర్తి రమేశ్, సర్పంచ్, సుందరగిరి

త్వరలో పనులు ప్రారంభిస్తాం



మార్కెట్ కోసం నిధులు మంజూరైన మాట వాస్తవం. గ్రామ పంచాయతీ ముందున్న స్థలంలోనా, లేక బస్టాండ్ వెనకాల నిర్మించాలా అనే విషయంపై చర్చ జరుగుతోంది. త్వరలో ఏదో ఒక చోట పనులు ప్రారంభిస్తాం.

– బెజ్జంకి లక్ష్మణ్, సర్పంచ్, చిగురుమామిడి

చర్యలు తీసుకుంటాం



మూడు గ్రామాల్లో స్థలాలు చూపించి తీర్మానాలు ఇచ్చారు. మినీ మార్కెట్ల నిర్మాణానికి ఈజీఎస్ నుంచి నిధులు మంజూరయ్యాయి. బొమ్మనపల్లిలో పనులు ప్రగతిలో ఉన్నాయి. చిగురుమామిడి, సుందరగిరిలో పనులు ప్రారంభం కాలేదు. త్వరలో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం.

– నర్సయ్య, ఎంపీడీఓ, చిగురుమామిడి

విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు



అవగాహన కల్పిస్తున్న అనంతపద్మనాభస్వామి

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత, శ్రీ ప్రగతి పాఠశాలల్లో విక్టరీ అకాడమీ సహకారంతో రైజింగ్ సన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాస్టర్ ట్రైనర్ అనంత పద్మనాభస్వామి విద్యార్థులకు చదువు ప్రాముఖ్యత, స్టడీ స్కిల్స్, టెక్నిక్స్ తెలియజేశారు. కార్యక్రమంలో బాశెట్టి శ్రావణి, జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు, రైజింగ్ యూత్ క్లబ్ అధ్యక్షుడు అశోక్, శ్రీప్రగతి స్కూల్ కరస్పాండెంట్ రాధాకృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భూ కబ్జాపై ఫిర్యాదు

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని అక్రమంగా కబ్జా చేస్తున్నారని, హైదరాబాద్‌లోని ప్రధాన కమిషనర్ భూ పరిపాలన కార్యాలయం(సీసీఎల్ఏ) అధికారికి కళాశాలకు చెందిన ఓ పీజీ విద్యార్థి శుక్రవారం ఫిర్యాదు చేశారు. కళాశాలకు చెందిన సర్వే నంబర్ 647లోని భూమిని కొందరు తప్పుడు పత్రాలు సృష్టించి, మున్సిపల్, రెవెన్యూ పర్మిషన్లు తీసుకుంటు స్థలం ఆక్రమించుకుంటున్నారని, పలుమార్లు కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఫిర్యాదులు, వినతిపత్రాలు అందజేసినా ఆక్రమణలు కొనసాగుతున్నాయని, కబ్జా దారులు, సంబంధిత అధికారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో రాబోయే విద్యార్థులకు మంచి చేయాలని, కబ్జాకు గురైన కళాశాల స్థలాన్ని అప్పగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

తడి, పొడి సాగుపై అవగాహన



మాట్లాడుతున్న ఏవో కిరణ్మయి



డ్రోన్‌తో పిచికారీ చేయిస్తున్న అధికారులు

గన్నేరువరం: తడి, పొడి విధానంలో వరి సాగు చేస్తే ఎకరాకు ఎనిమిది వందలు పదిహేనేళ్ల ఇవ్వనున్నామనిని ట్రైనీ కలెక్టర్ లెవిన్ ఉత్సవ్, వ్యవసాశాఖ అధికారి కిరణ్మయి తెలిపారు. మండలంలోని ఖాసీంపేట రైతువేదికలో శుక్రవారం వ్యవసాయశాఖ, పద్మపాణి స్వచ్ఛం సంస్థ ఆధ్వర్యంలో తడి,పొడి వరి సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ విధానంతో నీరు ఆదాతో పాటు వేర్లకు గాలి అంది బలంగా ఎదుగుతోందని వివరించారు. అధిక పిలకలతో ఆశించిన స్థాయిలో దిగుబడి ఉంటుందని తెలిపారు. ఉపకాలువ 8 ద్వారా సాగునీరు సరఫరా కావడం లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కాలువ పరిస్థితిని పరిశీలించారు.సాగు చేసే రైతులు పేరు నమోదు చేసుకోవాలని పద్మపాణి స్వచ్ఛంధ సంస్థ కోఆర్డినేటర్ అనూషరెడ్డి కోరారు. ఆధార్‌కార్డు, పట్టా పాసు పుస్తకం జిరాక్స్‌లతో గ్రామ పంచాయతీల్లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. వివరాలకు 8978760369 నంబర్ సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ ఎంపీడీవో నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ సంపత్‌రెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ గ్రామ కోఆర్డినేటర్ తిరుపతి, ఈఏవో అంజలి, పద్మపాణి స్వచ్ఛంధ సంస్థ కోఆర్డినేటర్స్ మధుకర్‌రెడ్డి, అనుష, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

డ్రోన్‌ల వినియోగంపై శిక్షణ

చొప్పదండి: వ్యవసాయంలో డ్రోన్‌ల వినియోగంపై మండలంలోని పెద్దకూర్మపల్లి గ్రామంలో శుక్రవారం జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం, మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించారు. గ్రామంలో శుక్రవారం 25 ఎకరాల్లో డ్రోన్ సహాయంతో నానో యూరియా పిచికారీ చేయించారు. డ్రోన్‌ల వినియోగంతో సమయంతో పాటు, ఖర్చు ఆదా అవుతుందని కేవీకే శాస్త్రవేత్త విజయ్, వ్యవసాయాధికారి వంశీకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో సాయికుమార్, సర్పంచ్ తొట్ల గంగమల్లయ్య, ఏటీఎం సుమాంజలి, జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత మావురం మల్లికార్జున్ రెడ్డి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని చెల్పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో జీపీ కార్మికుల పాదయాత్ర వాల్ పోస్టర్‌ను శుక్రవారం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల శంకర్ ఆవిష్కరించారు. 12వ తేదీ నుంచి పాలకుర్తి నుంచి 17 రోజుల పాటు నాలుగు జిల్లాల్లో 300 కిలోమీటర్ల పాదయాత్ర కొనసాగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. పీఆర్సీ ప్రకారం వేతనం పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు రూ.5 లక్షల ప్రమాద బీమా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు మ్యాకం మహిపాల్, మండల గౌరవ అధ్యక్షుడు శనిగరపు కొమురయ్య, గౌరవ మండల అధ్యక్షుడు శనిగరపు కొమురయ్య, మండల కార్యదర్శి ఆడెపు అరవింద్, కార్మికులు మనక్క, సరోజన, సంపత్, మొగిలి, రాజపోచక్క తదితరులు ఉన్నారు.

సర్టిఫికెట్ కోర్సులతో బహుళ ప్రయోజనాలు



విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న మదన్‌మోహన్, కళాశాల యాజమాన్యం

తిమ్మాపూర్: ఇంజినీరింగ్ విద్యార్థులకు సర్టిఫికెట్ కోర్సులతో బహుళ ప్రయోజనాలు కలుగుతాయని హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్స్ సంస్థ ఎండీ మదన్‌మోహన్ అన్నారు. జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో సోలార్ పీవీ ప్లాంట్ డిజైన్ అండ్ టెక్నాలజీ అంశంపై ఐదు రోజులు నిర్వహించిన సర్టిఫికెట్ కోర్సు శుక్రవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి మదన్‌మోహన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సోలార్ విద్యుత్ వినియోగంలో భారతదేశం పురోగమిస్తోందని, సంప్రదాయ విద్యుత్ వినియోగానికి మంచి ప్రత్యామ్నాయమన్నారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలరిత్యా రూఫ్ టాప్(ఇంటి పైకప్పు)పై సోలార్ ప్లాంట్లు నిర్మించుకుంటే డిస్కంలపై తక్కువ భారం పడుతుందని, విద్యార్థులు సోలార్ పీవీ ప్లాంట్ డిజైన్ శిక్షణలో నేర్చుకున్నారని తెలిపారు. కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు మాట్లాడుతూ స్కిల్ బేస్డ్ ట్రైనింగ్ ప్రోగ్రాంల ద్వారా విద్యార్థులు అధునాతన టెక్నాలజీ నేర్చుకుని ఉద్యోగ అవకాశాలను పెంచుకోవాలని సూచించారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ డాక్టర్ గడ్డం శ్రీధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి



డైరీ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కొత్త వినీత, తదితరులు

చిగురుమామిడి: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూనే ఉందని, త్వరలో టీచర్ల బదిలీ ప్రక్రియ ప్రారంభం కానుందని ఎంపీపీ కొత్త వినీత అన్నారు. శుక్రవారం తెలంగాణ టీచర్స్ యూనియన్ డైరీని చిగురుమామిడిలో ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధ్యాయులు హక్కుల సాధన కోసం ఏ సంఘంలో ఉన్నా సరే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రవీందర్, ఎంపీడీఓ నర్సయ్య, ఎస్సై సుధాకర్, తహసీల్దార్ ముబీన్‌అహ్మద్, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్, కార్యదర్శి వెంకటమల్లు, మండలశాఖ అధ్యక్షుడు రవీందర్, అసోసియేట్ అధ్యక్షుడు కె ప్రభాకర్‌రెడ్డి, టీచర్లు తిరుపతి, సర్పంచ్ రమేశ్, ఎంపీటీసీ తిరుపతి, హెచ్‌ఎం రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సత్యనారాయణ, తదితరులు

చిగురుమామిడి: యాదవులు అన్ని రంగాల్లో ఎదగాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షుడు సత్యనారాయణ కోరారు. శుక్రవారం చిగురుమామిడిలో యాదవ సంఘం నాయకులతో కలిసి మార్చి 1న చలో కొమురవెల్లి యాదవుల ఆత్మీయ సమ్మేళన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో యాదవులు ఎక్కడపోటీ చేసినా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. యాదవుల సమస్యలను పరిష్కరించే వారి వెంటే ఉండాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా డైరెక్టర్ రమేశ్, నాయకులు సదానందం, మల్లేశం, వెంకన్న, సంపత్, మహేశ్, శ్రీనివాస్, రాజు, నర్సయ్య, భిక్షపతి, మనోజ్ సంఘం కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

'చర్యలు తీసుకోవాలి'



ఫిర్యాదు చేస్తున్న నాయకులు

తిమ్మాపూర్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వెస్ట్‌మారేడు పల్లికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఎస్సై ప్రమోద్‌రెడ్డికి శుక్రవారం ఫిర్యాదు చేశారు. అతడిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పార్నంది జలపతి, బాబు, సంపత్, మురళి అశోక్ నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు

విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ



హుజూరాబాద్‌రూరల్: మండలంలోని శాలపల్లి ఇందిరానగర్ గ్రామంలో చేనేత విగ్రహ ప్రతిష్ఠాపనకు శుక్రవారం సర్పంచ్ కొడిగూటి శారదప్రవీణ్, ఎంపీపీ ఇరుమల్ల రాణిసురేందర్‌రెడ్డి భూమిపూజ చేశారు. సొంత నిధులతో విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు జడల మహేశ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' సద్వినియోగం చేసుకోవాలి



కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న డాక్టర్ శ్రీనివాస్

చిగురుమామిడి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ గీకురు రవీందర్ కోరారు. శుక్రవారం చిగురుమామిడిలోని కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి పరీక్షలు చేసుకుని అద్దాలు తీసుకున్నారు. వైద్యుల ద్వారా వివరాలు తెలుసుకున్నారు. 2,500 మందికి కళ్లద్దాలు అందజేశామని ఆప్తాలమిస్టు శ్రీనివాస్ తెలిపారు. అనంతరం వైద్యులను, ఆరోగ్యశాఖ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ధర్మానాయక్, డాక్టర్లు ప్రత్యూష, సూపర్‌వైజర్ చంద్రకళ, ఏఎన్‌ఎంలు స్వరూప, రజిత, మహేశ్, ఆశవర్కర్లు సరోజన, పద్మ, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులున్నారు.

విద్యుత్ కోతలతో పంటలు ఎండే ప్రమాదం



మాట్లాడుతున్న ఐలేని మల్లికార్జున్‌రెడ్డి, తదితరులు

చిగురుమామిడి: హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో రైతులు అంతంత మాత్రంగా వరినాట్లు వేస్తే విద్యుత్ కోతలతో ఎండిపోయే ప్రమాదం ఉందని వైఎస్ఆర్‌టీపీ హుస్నాబాద్ ఇన్‌చార్జి ఐలేని మల్లికార్జున్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని సుందరగిరిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పగటి పూట, రాత్రివేళ ఆరు గంటల చొప్పున తీఫేజ్ విద్యుత్ సరఫరా చేస్తుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. గతంలో కంటిన్యూగా విద్యుత్ సరఫరా చేసి ఇప్పుడు కోతలు విధించడం వల్ల పంటలు ఎండిపోతాయని కోతలు లేకుండా త్రీఫేజ్ కరెంట్ సరఫరా చేయాలని లేదంటే రైతుల పక్షాన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో వైఎస్ఆర్‌టీపీ మండలశాఖ అధ్యక్షుడు కంది శ్రీనివాస్, నాయకులు గట్టు సాయికృష్ణ, రాగుల రామ్, గందె ప్రశాంత్ పలువురు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్ష



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

హుజూరాబాద్: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 14, 15వ తేదీల్లో జిల్లా వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించనున్నారు. శుక్రవారం పరీక్షకు సంబంధించిన కరపత్రాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పాడిశెట్టి అభిలాశ్ ఆవిష్కరించి మాట్లాడారు. ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ప్రశ్నాపత్రాన్ని రూపొందించారని, ప్రతిభ ఆధారంగా బహుమతుల పంపిణీ చేస్తామని తెలిపారు. వివరాలకు 99492 25032 నంబర్ సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్, యుగేందర్, విష్ణు, నాని తదితరులు ఉన్నారు.